శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## 24న రూరల్ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్

**నెల్లూరుఅర్బన్,మార్చి 21 ప్రభాతవార్త** నెల్లూరుజిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఈనెల 24వ తేది నెల్లూరు రూరల్ పరిధిలోని ప్రజా సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకీ కూర్మనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణంలోని తిక్కనప్రాంగణంలో నెల్లూరు రూరల్ పరిధిలోని రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించి తగు పరిష్కారం చూపనున్నట్లు ఆయన తెలిపారు. నెల్లూరురూరల్ మండల పరిధిలోని ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కల్టెకర్ తెలిపారు.

# విద్యారంగాన్ని పటిష్ట పరిచేందుకు ప్రత్యేక చర్యలు



**నెల్లూరుఅర్బన్ మార్చి 21 ప్రభాతవార్త** బడికి వెళుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో జగనన్న గోరుముద్ద పేరుతో రుచికరంగా రోజుకో మెనూ తీసుకురావడంతో పాటు చిన్నారులకు మరింత ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు అదనంగా రాగిజావ అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గోరుముద్ద ద్వారా బడిపిల్లలకు వారానికి మూడు రోజులు ఉదయం పూట రాగిజావ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చ్‌వల్ విధానం ద్వారా లాంచనంగా ప్రారంభించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న బోజన పథకంలో ఇప్పటికే సమూలా మార్పులు చేసి జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతిరోజు బలవర్ధకమైన, మెరుగైన, రుచికరమైన నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు ఐరెన్, కాల్షియం వంటి పోషకాలు అందించి విద్యార్థులలో రక్తహీనతి, పోషకాహారలోపాన్ని నివారించేందుకు వారానికి మూడురోజులపాటు బెల్లంతో కూడిన రాగిజావను విద్యార్థులకు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 44392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 3763698 మంది విద్యార్థులకు దీనిద్వారా ప్రయోజనం చేకూరుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఏటా 86కోట్ల అదనపు వ్యయంతో రాగిజావ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ కెవి.ఎన్.చక్రధర్‌బాబు, కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డిలతో కలిసి జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు రాగిజావ అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలతోపాటు సంక్షేమ రంగాలను ముందుకు తీసుకువెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యారంగంలో ఎన్నడూలేని విధంగా అనేక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. అందులోభాగంగా నాడునేడు కార్యక్రమానికి శ్రీకారంచుట్టి అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో విద్యార్థులకు అవసరమైన మౌళిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గోరుముద్ద కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు రోజు వారి మోనులో మార్పు చేస్తు సంపూర్ణమైన పోషణ అందించే విధంగా మోనును రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి రోజు మనజిల్లాలోని 2590 పాఠశాలల్లో 181327మంది విద్యార్థులకు ఈపథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమం వలన ప్రభుత్వ పాఠశాలల్లో అడి మ్షన్లు పెరిగాయాన్నారు. జిల్లాల్లో మరింతగా విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈరోజు ప్రారంభించిన కార్యక్రమంలో విద్యార్థులందరికి వారానికి 3రోజుల పాటు రాగిజావ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భాగస్వామ్యులైన ఇస్కాన్‌ట్రస్ట్, శ్రీసత్యసాయిబాబ ట్రస్ట్‌వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

## భూముల విషయంలో ఫారెస్ట్, రెవెన్యూ సమన్వయంతో పనిచేయాలి



**కావలి, మార్చి 21 ప్రభాతవార్త** కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలో వున్న ఫారెస్ట్ భూములకు సంబంధించి ఫారెస్ట్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి వివాదాలకు స్వస్తి చెప్పేలా చర్యలు చేపడుతున్నట్లు కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయిలో ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మీడియాతో మాట్లాడారు. నెల్లూరులో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం జరిగిందన్నారు. డివిజన్, మండల స్థాయిలలో ఈ రెండు శాఖల అధికారుల సమావేశాలు జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు. జగనన్న భూ సర్వే జరుగుతుందన్నారు. ఫారెస్ట్ భూములు, రెవెన్యూ భూముల వివాదం తలెత్తకుండా రెండు శాఖలు సమన్వయంతో రెవెన్యూ మ్యాప్‌ను రూపొందించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో తహశీల్దార్లు, విఆర్వోలు, ఫారెస్ట్ అధికారులు భూ రీసర్వే ద్వారా 1బి అడంగల్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఫారెస్ట్ స్థలాలు ఎవరి ఆధీనంలో వున్నా వాటి వివరాలతో రెండు శాఖలు సమన్వయంతో అప్పజెప్పడం జరుగుతుందన్నారు. దగదర్తి, తదితర మండలాలలో భూ సమస్యలు వున్నాయన్నారు. ఫారెస్ట్ స్థలాలు ప్రభుత్వం సేకరించాలన్న లక్ష్యంతో ఈ రెండు శాఖల సమీక్షా సమావేశం జరుగుతుందన్నారు. రెవెన్యూ భూములు, ఫారెస్ట్ శాఖ భూముల వివరాలు పొందుపర్చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఎఫ్‌వో ఎ.చంద్రశేఖర్, కావలి తహశీల్దార్ మాధవరెడ్డి, డివిజన్‌లోని తహశీల్దార్లు, విఆర్వోలు, ఫారెస్ట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైద్యశాఖలో ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల

**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని ప్రభుత్వ మెడికల కళాశాల, ప్రభుత్వ పెద్దాసుపత్రిలో ఇటీవల ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ జాబితాను మంగళవారం విడుదల చేశామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపీ.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో తమ మెరిట్ జాబితాను పరిశీలించుకోవాలన్నారు. ఈ జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే ఈనెల 23, 24 తారీఖుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## నగరంలో ముగ్గురు సిఐల బదిలీ

**నెల్లూరు, మార్చి21 ప్రభాతవార్త-క్రైం** నెల్లూరు నగరంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సర్కిల్ ఇన్స్పెక్టర్స్‌ను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీ చేయటం జరిగిందని జిల్లా ఎస్పీ విజయరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంతపేట పోలీసుస్టేషన్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్న అన్వర్‌భాషాను మంగళగిరి రేంజ్ కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బి.కళ్యాణరాజును నియమించారు. అలాగే వేదాయపాలెం పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిఐ నరసింహరావును రేంజ్ కార్యాలయానికి, అతని స్థానంలో రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి.వెంకటనారాయణను నియమించారు. నెల్లూరు రూరల్ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిఐ వెంకటరెడ్డిని రేంజ్ కారా ్యలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి.శ్రీనివాసరెడ్డిని నియమించారు. బదిలీ అయిన ముగ్గురు అధికారులు వారికి కేటాయించిన స్టేషన్స్‌లో తక్షనమే విధుల్లో చేరాలని ఆదేశించామని ఎస్పీ పేర్కొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తృణధాన్యాలపై విస్తృత ప్రచార అవగాహన



**నెల్లూరుటౌన్,మార్చి21ప్రభాతవార్త** జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తృణ ధాన్యలపై వస్తృత ప్రచారం చేయడంతో పాటు అవగాహన, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సౌజన్య తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యలయంలో ఆమె మాట్లాడుతూ ఫోషన్ పక్వాడ పక్షోత్సవాలు ఈ నెల20వ తేది నుండి ప్రారంభమయ్యాయని ఇవి వచ్చే నెల 3వ తేది వరకు జరుగుతాయన్నారు. ఇందులో బాగంగా ప్రతి రోజు ఒక్కోక్క అంశం ద్వారా అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. మంగళవారం రేడియో స్థానిక టెలివిజన్ చానల్ ద్వారా చర్చ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ప్రత్యక్ష ఇంటర్వూలు నిర్వహించడం, ఫోషకాహార నిపుణులు, తృణ ధాన్యలను చేర్చడం వంటి వాటిపై అవగాహన కల్పిస్తారన్నారు. జిల్లాలోని 14 ప్రాజెక్ట్ పరిధిలో అంన్‌వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, చిన్నారులకు ఈ తృణధాన్యలు ఎలా తీసుకోవాలలో తెలియచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పిడి కార్యలయం సిడిపిఓ అనురాధ, కోవూరు సిడిపిఓ 2 టి అరుణ, ఐసిపి ఎస్‌పిఓ ఎస్ సమత తదితరులున్నారు.

## కలువాయమ్మ ఆలయంలో అమావాస్య పూజలు



**కలువాయి మార్చి 21 ప్రభాతవార్త** గ్రామశక్తి స్వరూఫిణి శ్రీకలువాయమ్మ అమ్మవారి ఆలయం నందు మంగళవారం అమావస్య సందర్భంగా పూజా కార్యక్రమాలను నిర వ్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతి నవగ్రహ మృత్యుంజయ, శ్రీరాజరాజేశ్వరీ అమ్మవారి మూల మంత్ర హోమాలను నిర్వహించారు. ప్రతి మాసం అమావస్యనాడు ఈహోమ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. గ్రామ సుభిక్షం కొరకు సర్వరోగ ,సర్వదోష నివార్ధర్ధాం అమ్మవారికి విశేష కార్యక్రమాలను భక్తుల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. హోమపూజా కార్యక్రమాలలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి అనంతరం అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా చల్లారత్నయ్య, దనమ్మ, దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం** స్థానిక దర్గామిట్టలోని ప్రభుత్వ పెద్దాసుపత్రి అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని మెడికల్ కళాశాల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మీసునంద సూచించారు. మంగళవారం ఆ ఆసుపత్రిలోని అధికారులతో హెచ్‌డీఎస్ కార్యాలయం ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రధానంగా రోగులు అత్యవసర చికిత్స కోసం వచ్చే క్యాజువలిటీ విభాగాన్ని ఆధునీకరించేందుకు, అక్కడ వైద్య పరికరాల మరమ్మత్తులు, ఫ్లోర్ పగిలిపోయిన చోట మరమ్మత్తులు తదితర వాటిని సత్వరమే పూర్తి చేయాలని తీర్మానం తీసుకున్నారు. ప్రభుత్వం రెండు నెలల క్రితం అభివృద్ధి పనులు కోసం రూ.35లక్షలు విడుదల చేసిందని సునంద వివరించారు. ఈ నిధులతో తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు. లేదంటే మార్చి తర్వాత నిధులు వెనక్కు వెళతాయన్నారు. అభివృద్ధి పనులకు ఏపీఎంఎస్‌ఐడీసీఈఈ వేగంగా ప్రణాళిక సిద్ధం చేసి వారంలోపు నిధులు ఖర్చు చేయాలని ఆమె అన్నారు. అలాగే శుభమస్తు వస్త్రమాల్ యాజమాన్య సహకారంతో ఆసుపత్రి వద్ద సర్వజన ఆసుపత్రి, క్యాజువాలిటీ, చిన్నపిల్లల విభాగం ఇలా రోగులకు సులభతరంగా అర్ధమయ్యే రీతిలో పేర్లు బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ మాట్లాడుతూ ఆసుపత్రికి తక్షణ అవసరమైన వనరులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు శ్రీనివాసులు, ఆసుపత్రి డైరెక్టర్ ఏడుకొండలు, ఈఈ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటపొలాలు పరిశీలించిన సోమిరెడ్డి



**సంగం మార్చి 21 ప్రభాతవార్త** సంగం మండలం తరుణవాయి గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న వరిపొలాలను మాజీ మం త్రి టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. ఏకరాకి ఎంత నష్టం జరిగింది అని రైతులనే అడిగి తెలుసుకున్నారు. వైసిపి హయాంలో రైతులు అన్ని విధాలా నష్టపోయారని ఆయన విమర్శించారు. దాన్యానికి మద్దతు ధర ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు దర ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి, మోచర్ల మోహన్, మోడి పెంచలయ్య, తెలుగుదేశంనాయకులు, రైతులున్నారు.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



**ఆత్మకూరు, మార్చి21ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి శోభకృత్‌నామ ఉగాది సంవత్సర శుభాకాంలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ అంటేనే షడ్రుచుల సమ్మేళనమన్నారు. చిరువేపపూత, మామిడికాయ పులుపుతో పులకింతతో పాటు ఆరు రుచులతో ఆనందంగా ఆరంభించే ఈ తెలుగు నూతన సంవత్సరాన్ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉప్పులో ఉండే గుణం మనజీవితంలో ఉత్సాహానికి, వేపపూతలోని చేదు మన జీవితంలో బాధకలిగించే అనుభవాల గురించి, చింతలోని పులుపు మనం నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులను, మామిడి ముక్కల్లోని వగరు వంటి రుచులు కొత్త సవాళ్ళ గురించి , కారం మనల్ని సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులను గుర్తు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందాల ఈతెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన



**నెలూ ్లరు, మార్చి21 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక ఆర్టీసీ నెల్లూరు 1 డిపోలో మంగళవారం ఆదర్శఉద్యోగులకు అబినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా సంస్థ డిప్యూటీ సిటిఎం టి.చిరంజీవిరావు, డిప్యూటీ సిఎంఈ బి.శ్రీనివాసులరెడ్డిలు పాల్గొన్నారు. నెల్లూరు 1 డిపో పరిధిలో అత్యధిక ఈపికే సాధించిన ముగ్గురు కండక్టర్లకు సిటిఎం, అత్యధిక కేఎంపిఎల్ సాధించిన ఇద్దరు డ్రైవర్లకు సిఎంఈలు నగదు పురస్కారాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సంస్థ అభివృద్ధి కోసం అందరూ కష్టపడి పనిచేయ్యాలని కోరారు. ప్రయాణీకులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 1డిపో మేనేజర్ మురళీకృష్ణ, సిబ్బంది సిహెచ్.శ్రీదర్, విసిఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన ఎర్రచందనం స్మగ్లర్ల ఆస్తుల సీజ్‌కు రంగం సిద్ధం



**కావలి, మార్చి 21 ప్రభాతవార్త** ఫారెస్ట్ శాఖ దాడులలో పట్టుబడిన ఎర్రచందనం స్మగ్లర్ల ఆస్తుల్ని సీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు నెల్లూరు జిల్లా డిఎఫ్‌వో ఎ.చంద్రశేఖర్ చెప్పారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఆర్డీవో సమక్షంలో డిఎఫ్‌వో మీడియాతో మాట్లాడారు. ఎర్రచందనం స్మగ్లర్లకు కావలి అడ్డా అయిందన్న ప్రశ్నకు ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయంలో వాస్తవాలు వెల్లడిస్తే కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనే నిల్వ చేసేలా ఎర్రచందనం డంప్‌లు లేవన్నారు. అయితే కావలిలో ఓ పాత గోడౌన్ తీసుకొని ఎర్రచందనం దుంగల్ని నిల్వ చేసినట్లు సమాచారం వుందన్నారు. అందుచేత జిల్లాలోని పాత గోడౌన్లపై దాడులు చేస్తున్నామన్నారు. మూలబడి వున్న మారుమూల ప్రాంతాల్లోని గోడౌన్లను కూడా తనిఖీ చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎర్రచందనం కదలికలపై నిఘాను తీవ్రతరం చేశామన్నారు. ఎర్రచందనం దుంగల రవాణా స్మగ్లర్లు ఎక్కడ పట్టుబడితే ఆ ప్రాంతాల పరిధిలోని డిఎస్పీ విచారణ చేస్తారన్నారు. అంతేకాకుండా స్మగ్లర్ల ఆస్తుల్ని అటాచ్‌చేయడం జరుగుతుందన్నారు. ఏదిఏమైనా కావలిలో పట్టుబడిన ఎర్రచందనం విషయంలో ఫారెస్ట్ శాఖ అన్ని కోణాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తుందన్నారు. కావలి గోడౌన్‌లో ఎర్రచందనాన్ని పట్టుకున్నారా, లారీ వెళ్తుంటే దాడి చేసి పట్టుకున్నారా అన్న ప్రశ్నలకు డిఎఫ్‌వో చంద్రశేఖర్ నో కామెంట్ అంటూ సమాధానాన్ని దాట వేశారు.

## సామాజిక తనీఖి ప్రజావేదిక



**బుచ్చి మార్చి 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణంలో సామాజిక తనిఖి ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ పి.డి నిర్మలాదేవి, ఎపిడి మృదులా, డిబిఒ సురేష్‌బాబు, సోషల్‌ఆడిట్ కాంతయ్య, ఎంపిడిఒ నరసింహరావు ,క్వాలిటి కంట్రోల్ ఇఇ వేణుగోపాల్, పంచాయితీరాజ్ ఎఇ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ పిడి నిర్మలాదేవి మాట్లాడుతు 2021-22 సంవత్సరాలకు సంబందించి 15 వ విడత సామాజిక తనీఖిలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 13 పంచాయితీలకు సంబందించి ఆడిట్ నిర్వహించినట్లు తెలిపారు. 21-22 ఆర్ధిక సంవత్సరాలకు సంబందించి ఒక్కకోటి 92 లక్షలా 83 వేల 743 రూపాయాలుకు సంబంధించి 467 పనులు జరిగాయని చెప్పారు. ఇందుకు గాను రికవరీ 29 వేల 980 రూపాయాలు పంచేడు, మినగల్లు, నాగమాంబాపురం గ్రామాలలో జరిగిందని అన్నారు. ఇన్‌చార్జి ఎపిడి రాజశేకర్, ఎపిడి వెంకరమణయ్య, ఇసి బాబు, టిఎ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకోబోతున్న యువతిని కాపాడిన పోలీసులు

**కొండాపురం, మార్చి 21 ప్రభాతవార్త** మండలంలోని మర్రిగుంట గ్రామానికి చెందిన ఒక యువతి ఆత్మహత్య చేసుకోబోతున్న తరుణంలో కొండాపురం పోలీసులు స్పందించి ఆమెను ఆత్మహత్య చేసుకోకుండా కాపాడారు. కొండాపురం ఎస్సై ఖాజావలి కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. మర్రిగుంట గ్రామానికి చెందిన ఒక యువతి తల్లిదండ్రులపై అలిగి రాళ్ళపాడు రిజర్వాయర్ లోతట్టు నీళ్ళలోకి వెళి ఆత్మహత్యకు పాల్పడుతున్న సమయంలో గమనించిన కొందరు ఎస్సైకి సమాచారం అందించారు. వెంటనే ఎస్సై ఖాజవలి ఎఎస్ఐ సుబ్బయ్యకు ఫోన్‌లో తెలిపారు. ఘటనా స్థలానికి వెళ్లి ఆ యువతిని కాపాడాలని సూచించారు. దీంతో ఎఎస్ఐ సుబ్బయ్య, కానిస్టేబుల్ రాజశేఖర్‌లు వెంటనే వెళ్లి ఆమెను కాపాడారు. యువతి తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. ఎఎస్ఐ సుబ్బయ్య, కానిస్టేబుల్ రాజశేఖర్‌లను ఎస్ఐ ఖాజావలి అభినందించారు.

# జాతీయస్థాయి పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులకు సత్కారం




**నెల్లూరు, మార్చి21 ప్రభాతవార్త-విద్య** రాజస్థాన్‌లోని జైపూర్ చౌహాన్ స్టేడియంలో మూడురోజులపాటూ నిర్వహించిన రెండవ జాతీయస్థాయి స్మాష్ రాకెట్ సీనియర్ పురుష, మహిళల డబుల్స్ పోటీల్లో ఆంధ్రా జట్టు క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు.

ఈ పోటీల్లో తొలిసారి పాల్గొన్న ఆంధ్రా మహిళా జట్టు అత్యుత్తమంగా ప్రతిభను కనపరిచి జాతీయస్థాయిలో తృతీయస్థానాన్ని కైవశం చేసుకుంది. ఈ విభాగంలో ఎం.దేవిక, పి.విజయ, పి.సుజాతలు ప్రతిభ కనపరిచి నందుకు గాను కాంస్యపతకాలను, జ్ఞాపికను, ప్రశంశా పత్రాలను అందిచి సత్కరించారు. అలాగే తొలిసారి ఈ పోటీల్లో పాల్గొన్న పురుషుల జట్టుకుడా అత్భుతమైన ప్రతిభ కనపరచటంతో జాతీయస్థాయిలో నాల్గవ స్థానాన్ని దక్కించుకున్నారు. పురుషుల విభాగంలో జి.మహేష్, పి.కాంత్రికుమార్, ఎకెకే.కరిముల్లా, పి.సాయిబాబులు ప్రతిభ కనపరిచి ప్రతిభా అవార్డులను, జ్ఞాపికలను అందుకున్నారు. గెలుపొందిన క్రీడాజట్లకు జయపూర్ మేయర్, కమీషనర్‌లు అభినందించి పతకాలను అందించి సత్కరించారు. కాగా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రఖ్యాతినిక ఇనుమడింపచేసిన క్రీడాకారులను స్మాష్ రాకెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ్యకార్యదర్శులు ఎం.దేవిక, సిరాజ్‌లు అభినందించారు.

## విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్ ముందస్తు ఉగాది వేడుక




**పొదలకూరు మార్చి 21 ప్రభాతవార్త:** స్దానిక రామమందిరం వీధిలో ఉన్న విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు మంగళవారం ముందస్తు ఉగాది సంబరాలు నిర్వహించారు. ఉగాది పచ్చిడిని విద్యార్దులందరు కూడా భక్తి శ్రద్దలతో స్వీకరించారు.అలాగే విద్యార్దులు పంచాంగం యొక్కవిశిష్టతను మరియు పండుగ ప్రాముఖ్యతను సహచర విద్యార్దులకు తెలియజేశారు. పలువురు విద్యార్దులు పండుగ ప్రాముఖ్యత గురించి పూర్తి వివరాలను తెలియజేశారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ హెడ్‌మాస్టార్ జి కామాక్షి,టి స్వప్నారెడ్డి మాట్లాడుతు విద్యార్దులకు ఈ ఉగాదిపండుగ జరుపుకునే విధానం ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో ముందస్తు వేడుకలు నిర్వహించామని అన్నారు. విద్యార్దులు అన్ని రంగాలలో ముందుకు తీసుకొని పోవడమే తమ లక్ష్యమని విజేత ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆశయమని తెలిపారు.ఈకార ్యక్రమంలో అకడమిక్ డీన్ పాలమణి, కవిత,వేణు,ఉపాధ్యాయులు గృహలక్ష్మీ చిన్నయ్య,సుస్మిత,రోషిణి,భవానీ,కృష్ణవేణి,మస్తాన్‌బి, తదితరులు పాల్గోన్నారు.

## నందిఅవార్డు అందకున్న గంటా నరసింహులు



**బుచ్చి మార్చి 21 ప్రభాతవార్త:** శ్రీశోభకృత్ నామ ఉగాది పురస్కరించుకొని రాజమండ్రి వై జంక్షన్‌లోని రోటరీ క్లబ్ సెమినార్‌హాల్‌లో ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రాజాయోనా ఆధ్వర్యంలో ఉగాది నంది పురస్కారోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం కి చెందిన ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంటా నరసింహులకు నంది అవార్డును సినియాక్టర్ నారాయణమూర్తి అందజేశారు.ఈ సందర్బంగా నారాయణమూర్తి మాట్లాడుతు మనిషి తనకోసం జీవిస్తే అదిస్వార్దం,ప్రజలకోసం జీవిస్తే అధి త్యాగం అని ఆయన నరసింహులను ప్రశంసించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రా ష్ట్ర సాహిత్య అకాడమి చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల లక్ష్మీ, కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తి మండప్రతాప్, తూర్పుగోదావరి జిల్లా వైఎస్‌ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ముద్దాల అను,చిలుకూరి శ్రీనివాసరావు, చెరుకువాడ రంగసాయి, కొల్లి రమాదేవి, కుంపట్ల సుబాషిణి, పట్టపగలు ప్రకాశరావు, డాక్టర్ గూటం స్వామి,డాక్టర్ గోదా రమేష్,డాక్టర్ జల్లి దొమే ్మటి రామారావుతోపాటు పలువురు సాహితి ప్రముఖులున్నారు.

## తలంబ్రాలుకు సిద్ధమైన గోటితో వలిచిన వడ్లు



**వింజమూరు, మార్చి21ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీ కాలనీలోని రామాలయంలో మహిళలు భద్రాచలంలోని శ్రీరామనవమి ఉత్స వాలను పురస్కరించుకొని స్వామి వారి కళ్యాణానికి తలంబ్రాలుగా గోటితో వలిచిన వడ్ల బియ్యం సిద్ధం చేశారు.గ్రామంలోని మహిళలు వడ్లను సేకరించి చేతి గోళ్ళతో వలిచి బియ్యాన్ని తయారు చేయడాన్ని ఎంతో పవిత్రంగా , పుణ్యంగా భావిస్తారు. కాలనీలోని మహిళలు 51రోజులపాటు అత్యంత భక్తిశ్రద్దలు, నియమనిష్టలతో తలంబ్రాల బియ్యాన్ని సిద్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీవెన్నెలకంటి రాఘవయ్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, గిరిజన మహిళానేత నూతలపాటి జయలక్ష్మి మాట్లాడుతూ భద్రాచలంలో జరుగు శ్రీరామనవమికి తన స్వీయ పర్యవేక్షణలో తనవంతుగా గిరిజన , యానాది కాలనీవాసులు 51రోజులు పాటు గోటితో వడ్లు వలవడం తమకు దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నా మన్నారు .శ్రీరామునికి సేవ చేసేందుకు ఈసదావకాశం కల్పించిన సమరసతసేవా ఫౌండేషన్ కలిగిరి మండల కన్వీనర్ కదిరి వెంకట్రావ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గోటితోవలిచిన బియ్యాన్ని మార్చి23న కలిగిరిలోని కలిగిరమ్మ దేవాలయం నుండి స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు వచ్చే వాహనానికి అందజేస్తామన్నారు.

## ఘనంగా పోషణ్‌పక్వాడా సంబరాలు




**వింజమూరు,మార్చి21ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్‌అభియాన్, పోషణ్‌పక్వాడా 2023సంబరాలను ఘనంగా నిర్వహించారు. పోషణ్‌పక్వాడా పక్షోత్స వాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రొడ్డా వెంగమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పరిశుభ్రమైన ఆహార అలవాట్లు , పరిపుష్టికర శక్తిని అందించే ఆహారపదార్థాలను తీసుకోవడం గురించి అవగాహన కల్పించారు. ప్రోటీన్‌లు, విటమిన్లు, కార్బోహైడ్రేట్స్, పీచుపదార్థాలు కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందించడమే లక్ష్యంగా ఈ పోషణ పక్వాడా ప్రక్రియను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నారన్నారు. 2023సంవత్సరానికి గాను మార్చి 20నుండి ఏప్రిల్3వరకు నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈకార్యక్రమంలో ఊటుకూరు అంగన్‌వాడీ కార్యకర్తలు సుభరత్నమ్మ, విజయలక్ష్మి, తక్కెళ్ళపాడు, ఇందిరానగర్, నందిగుంట కార్యకర్తలు చిన్నమ్మ, రాధ, ప్రతిమ, తిరుపతమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## వైద్యశాఖలో పోస్టుల భర్తీకి చర్యలు

**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో టెలిమెడిసన్ విభాగంలో పనిచేసేందుకు ఒక పీడియాట్రిక్ డాక్టర్, అదే ఆసుపత్రిలోని డైస్ సెంటర్‌లో పనిచేసేందుకు మరొక పీడియాట్రిక్ డాక్టర్ పోస్టును, జనరల్ మెడిసన్ డాక్టర్ పోస్టును భర్తీ చేస్తున్నామన్నారు. ఆసక్తి గల డాక్టర్లు ఈనెల 22 తారీఖు నుండి ఈనెల 27లోపు వాక్‌ఇన్ ఇంటర్వ్యూకి సంతపేటలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో హాజరు కావాలన్నారు. దరఖాస్తులను ఎస్పీఎస్‌నెల్లూరు. ఏపీ.జీవో వి.ఇన్. /నోటీసు/ రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

## జడ్పీ హైస్కూల్లో రాగి జావ పంపిణీ



**అనంతసాగరం,మార్చి21ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని టిజెవన్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న అధ్యక్షతన జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన ్న ప్రభుత్వం విద్యాభివృద్ధే ధ్యేయంగా విద్యార్థుల శ్రేయస్సుకు పలు కార్యక్రమాలను చేపడుతున్నారరని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. ఎంఇఒ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని 69ప్రభుత్వ పాఠశాలల్లో 4860 మంది విద్యార్థులకుఅందించామన్నారు. విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరిక్షలకు ప్రతి ఒక్కరూ బాగా చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తక్షణ భీమా సహాయం పంపిణీ



**ఆత్మకూరు, మార్చి21 ప్రభాతవార్త:** మండలంలోని అప్పారావుపాళెంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన అడుసుమల్లి సురేష్‌కుమార్ కుటుంబానికి వైఎస్ఆర్ తక్షణ భీమాసహాయం 10వేల రూపాయలను మంగళవారం వైసిపి రూరల్ నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు అందజేశారు. ఈకార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ హరిబాబు, విఆర్ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గోరుముద్దలో మరో పౌష్టికాహారంగా ' రాగిజావ'



**కొడవలూరు మార్చి 21 ప్రభాతవార్త:** జగనన్న గోరుముద్దలో పోషకాహారం బడిపిల్లలకు ఉదయంపూట రాగిజావను కార్యక్రమాన్ని మంగళవారం కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ నందు ఎపిడివో సుబ్రహ్మణ్యం, ఎంఇఒ వసంతకుమారి అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ పిల్లలకు ఎదుగుదలకు మంచి పోషకపదార్థాలు అవసరమని పేర్కొన్నారు. అంతేకాక పిల్లకు రక్తహీనత, ఐరన్, కాల్షియం వంటి లోపాలు లేకుండా మన రాష్ట్ర ముఖ్యమంత్రి " జగనన్న గోరుముద్ద" పథకంలో బాగంగా నేటి నుంచి చిక్కీతోపాటు, బెల్లంతోకూడిన రాగి జావను కూడా విద్యార్థులకు అందించారని తెలిపారు. అనంతరం ఎంఇఒ వసంతకుమారి మాట్లాడతూ విద్యార్థులకు ( మంగళ, గురు. శని ) బెల్లంతో కూడిన రాగిజావను విద్యార్థులకు అందిచనున్నామని, మగిలిన మూడు రోజులు ఎలాగో చిక్కీ అందిస్తూన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపిపి గాలిజోతి, సర్పంచ్ సుప్రియా, స్కూల్ కమిటీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గోన్నారు.

## మహిళా ఉద్యోగులకు క్రీడాపోటీలు



**నెల్లూరు,మార్చి21 ప్రభాతవార్త-విద్య:** నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో మెప్మా ఉద్యోగులకు, ప్రభుత్వ నరి ్సంగ్ కళాశాల విద్యార్థినిలకు పొదుపు సంఘ మహిళలకు సాక్‌రేస్,నీడిల్ మరియు త్రెడ్, మ్యూజికల్ చైర్స్ నందు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాప్రాదికార సంస్థ చీఫ్ కోచ్ ఆర్‌కె.యతిరాజ్ మాట్లాడుతు మహిళా దినోత్స వంలో భాగంగా ఈ పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. 23న వాలీబాల్,హ్యాండ్‌బాల్, క్రికెట్,శాంతి యోగాల్లో పోటీలు నిర్వహించనున్నామని అందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిప్పిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుర్చీలు బహూకరణ




**వింజమూరు,మార్చి21ప్రభాతవార్త:** వింజమూరు లోని సామాజిక ఆరోగ్యకేంద్రానికి వన్‌విలేజ్-వన్‌ఇండియా , తిప్పిరెడ్డి చలమారెడ్డి ట్రస్ట్ చైర్మెన్, మాజీ జడ్పీటిసి సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి ఆసుపత్రికి అవసరమైన 10కుర్చీలను బహూకరించారు. ఇటీవల గణతంత్ర దినోత్స వం సందర్భంగా ఉత్తమ డాక్టర్‌గా అవార్డు పొందిన ఆసుపత్రిలోని డాక్టర్ శ్వేతాబిల్లా ను ఈసందర్భంగా తిప్పిరెడ్డి నారపరెడ్డి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆరోగ్యకేంద్రంలో ప్రస్తుత వైద్యనిపుణుల బృందం రోగులకు విశేషంగా సేవలందిస్తుండడం గొప్ప విషయమన్నారు. మెట్టప్రాంతమైన వింజమూరు మండలంలో కార్పొరేట్ తరహాలో వైద్యం అందిస్తున్న యువ వైద్యుల స్ఫూర్తి ఆదర్శనీయమన్నారు. తమ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా వైద్యులు పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఫైప్‌లైన్ కావాలని కోరగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరో అతిథి నిమ్మకాయల కృష్ణారెడ్డి స్పందించి ఆసుపత్రి ఆవరణలో మొక్కలను నాటించేందుకు , వాటి పోషణకు అవసరమైన ఫైప్‌లైన్ ఏర్పాటుకు , ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించేందుకు తన సొంత నిధులను వెచ్చిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు దాట్ల శ్రీనివాసులురెడ్డి, వలమూరు సుబ్బారావ్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ గున్నం మదన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ సద్దాంహుసేన్, అటెండర్ వెంకట్రావ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగిజావ పంపీణి



**కలువాయి మార్చి 21 ప్రభాతవార్త:** జగనన్న గోరుముద్ద కార ్యక్రమంలో భాగంగా స్దానిక బివిఎన్‌ఆర్ జడ్‌పి హైస్కూల్ నందు విద్యార్దులకురాగి జావ పంపీణి కార్య క్రమాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్ జనార్దన్‌రెడ్డి ,సొసైటీ అద్యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి,ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, పాఠశాల కమీటి చైర్మన్ అంకయ్య, వారి చేతులు మీదుగా పంపీణి చేశారు.జగనన్న గోరుముద్దలో భాగంగా మరోక పోషకాహారమైన రాగి మాల్ట్ లో ఐరన్ విటమిన్లు పిండిపదార్దాలు ఉంటాయని పిల్లల శారీర అభివృద్దికి ఉపయోకరంగా ఉంటుందని ఈ సందర్బ ంగా వారు తెలిపారు.ఈకార్యక్రమంలో కలువాయి సర్పంచ్ పెంచల మ్మ,సిఆర్‌పి మహేష్, ఉపాధ్యా యులు పాల్గోన్నారు.

## ఆదార్ కేంద్రాన్ని తనిఖీచేసిన ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఒ



**బిట్రగుంట, మార్చి21,ప్రభాతవార్త:** బోగోలు మండలం ఏనుగులబావి సచివాలయంలో మంగళవారం ఆదార్ కేంద్రాన్ని ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఒ శ్రీదేవి ఆకశ్మిక తనిఖీచేశారు.ఈసందర్బంగ ఆదార్ స్పెషల్‌డ్రైవ్‌పై పలు సూచనలు చేశారు.కేంద్రం పనితీరుపై సంతృప్తివ్యక్తంచేశారు.

## రాగిజావని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**బిట్రగుంట, మార్చి21,ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని విశ్వనాధరావుపేట జిల్లాపరిషత్ బాలురు,బాలికల ఉన్నతపాఠశాలల్లో,రామస్వామిపాళెం గిరిజనకాలనీలో మంగళవారం గ్రామసర్పంచ్ గండూరి మంజుల విద్యార్ధిని విద్యార్దులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.అలాగె ఇబ్రహీంపేట మండలపరిషత్ ప్రాధమిక పాఠశాలలో మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మ,బోగోలు ప్రాధమికపాఠశాలలో వై.సి.పి యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు ప్రారంబించారు. ఆయా కార్యక్రమాలలో పాఠశాలల ప్రదానోపాధ్యాయులు విద్యాకమిటి చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న జగన్



**వరికుంటపాడు, మార్చి21,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకోసం ఎన్నో నూతన వరాలను కురిపిస్తు విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నారని జట్‌పి.టి.సి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర అన్నారు.మంగళవారం స్తానిక జట్.పి ఉన్నతపాఠశాలలో జగనన్న గోరుముద్ద పదకంలో బాగంగ విద్యార్దుల ఆరోగ్యంకొరకు చేపట్టిన రాగిజావ పంపిణికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగ జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర,మండల వై సి పికన్వీనర్ అండ్రా బాలగురవారెడ్డిలు పాల్గొని విద్యార్ధిని విద్యార్దులకు రాగిజావను అందజేశారు.ఈకార్యక్రమంలో జట్.పి.టి.సి మాట్లాడుతు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యలో విప్లవాలు సృష్టిస్తున్నారని నాడు,నేడు పదకం అమ్మవడి గోరుముద్ద వంటి పదకాలను తీసుకొచ్చి విద్యార్దులకు తోట్పాటునందిస్తున్నారన్నారు.మద్యాహ్నబోజన పదకానికి గతప్రభుత్వం 450కోట్లు మాత్రమే ఖర్చుచేయగ నేడు జగనన్న గోరుముద్దద్వార 18వందలకోట్లు ఖర్చుచేస్తు విద్యార్దులకు పోషకాహారం అందజేస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ దిలీప్‌కుమార్,ప్రధానోపాద్యాయుడు శ్రీనివాసులరెడ్డి, స్కూల్‌కమిటి చైర్మన్ నరసింహ,వై.సి.పినేతలు మానం మస్తానయ్య, నాగిరెడ్డి, మస్తానయ్య, తిరుపతిరెడ్డి, స్కూల్ కమిటి మాజీచైర్మన్ బొద్దు శివారెడ్డి,ఉపాద్యాయులు రాజేశ్వరరావు, మౌలాలి,శ్యామల, జయశ్రీ, విద్యార్దినీవిద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## పెచ్చులూడిపడుతున్న తరగతిగది



**వరికుంటపాడు, మార్చి21, ప్రభాతవార్త:** ఒకవైపు ప్రభుత్వం నాడునేడు పదకంతో పాఠశాలను అభివృద్ది చేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతుంటె ఇక్కడ విద్యార్దు లుమాత్రం ఏసమయంలో పెచ్చులూడి పైనపడతా యోనని భయంతో బిక్కుబిక్కుమంటున్న సంఘటన మండలకేంద్రంలోని ఉన్నతపాఠశాలలో మంగళవారం చోటుచేసుకుంది.9వ తరగతిగదిలో మంగళవారం ఒక్కసారిగ పెచ్చులూడి కిందపడ్డాయి. ఆసమయంలో విద్యార్దులెవ్వరు ఆగదిలో లేకపోవడంతో పెనుప్రమాద ంతప్పినట్లైంది. నాబార్డుకింద అక్షలరూపాయలుపెట్టి పనులు చేపట్టినప్పటికి ఇంజనీరింగ్ అదికారుల నిర్లక్షం కాంట్రాక్టర్ల నిర్లక్షంతో పనులుచేయకుండ నామమాత్రంగ గదిపైన ఫ్లోరింగ్‌లాగి వదిలేయడం వారుచేస్తున్న పనితీరును ఎండగడుతుంది.ె ఎచ్చులూడుతు న్యాయన్న విషయం కాంట్రాక్టర్‌కు తెలిపినప్పటికితమకేంసంబందంలేనట్లు వ్యవహరించడం అక్కడ ఆయన పనితీరును తెలుపుతుంది.కావున ఉన్నతాదికారులు స్పందించి విద్యార్దుల రక్షణకై చర్యలు చేపట్టాలనితల్లి దండ్రులు కోరుతున్నారు.

## దెబ్బతిన్న, తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి



**కావలి, మార్చి 21 ప్రభాతవార్త** ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానకు వేలాది ఎకరాలు దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారని వెంటనే రైతులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ళూరి మాల్యాద్రి, మండల అధ్యక్షులు పి.ఎ తారామయ్య, కార్యదర్శి యం.రాధాకృష్ణలు ఆర్డీవో శీనానాయక్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కావలి, బోగోలు, జలదంకి మండలాలలో వేలాది ఎకరాలు పంట రాలిపోయి కోసిన ధాన్యం కల్లాల్లో తడిచిపో యిందన్నారు. అప్పోసప్పో చేసి రైతులు, కౌలు రైతులు పంటలు పండిస్తే అకాల వర్షాలు, వడగండ్ల వానతో పంటలు దెబ్బతిన్నాయన్నారు. జరిగిన నష్టంపై రైతులు ఆందోళనలో వున్నారన్నారు. అగ్రికల్చర్ అధికారులు యద్దప్రాతిపదికన పంటల నష్టాన్ని అంచనా వేసి రైతులను, కౌలు రైతులను వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ మూడు మండలాలలో ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వం ఇంత వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయలేదన్నారు. మిగిలిన ధాన్యాన్ని, తడిచిన ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పుట్టి ధాన్యం 17 వేల 500 రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. తూకాలలో మోసాలు అరికట్టి మద్దతు ధరకంటే తక్కువ కొనుగోలు చేసిన రైస్‌మిల్లర్లపై చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు రావాల్సిన లక్షల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. గత ఆరు సంవత్సరాలుగా రావాల్సిన లారీల, ట్రాక్టర్ల బాడుగులు, లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పనులను పటిష్టంగా అమలుపర్చి ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## పొలాన్ని ఆక్రమించారని చేసిన ఆరోపణలు నిరాధారం



**కావలి రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:** బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంట గ్రామస్తులు తనపై పొలం ఆక్రమించారని చేసిన ఆరోపణలు నిరాధారమైనవని కావలి శాంతినగర్‌కు చెందిన సన్నిగంటి శీనయ్య తెలిపారు. కావలిలో ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నేను, అదే గ్రామానికి చెందిన బొందు మహేష్‌లు కలిసి నెల్లూరుకు చెందిన డాక్టర్ పాలవల్లి మునెమ్మ వద్ద నుంచి 2005 సంవత్సరం ఏప్రిల్ 15వ తేది 11.10 సెంట్ల మెట్ట భూమిని కొన్నామన్నారు. ఈ భూమిలో అప్పటి నుండి మేము సాగుబడి చేసుకుంటున్నామన్నారు. తిరుపతి మాది అంటున్న భూమికి నిజమైన వారసులు పెండెం వెంకమ్మ జాయింట్ కలెక్టర్ వద్ద మేము 1971 సంవత్సరం ప్రాంతంలో మావారసత్వంగా వచ్చిన 2 ఎకరాల భూమిని ముంగమూరుకు చెందిన మేకల కృష్ణారెడ్డికి అమ్మడం జరిగిందని సాక్ష్యం కూడా చెప్పడం జరిగిందన్నారు. మేము ఆ భూమిని సరైన పద్దతిలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. తిరుపతి, వారి కుటుంబ సభ్యులు నన్ను ఈ విధంగా భయభ్రాంతులకు గురిచేయడం నాకు, నా కుటుంబ సభ్యులకు తీవ్ర మనస్థాపం కల్గిస్తుందని తెలిపారు. నా వైపు నుండి ఎటువంటి తప్పుడు వున్నా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునని ఆయన తెలిపారు.

## రాకపోకలకు తీవ్ర అంతరాయం



**కొడవలూరు మార్చి 21 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని బసవాయపాలెం నందు మంగళవారం ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వివరాల్లోకెళితే ఈనెల 18వతేది శనివారం సాయింత్రం వచ్చిన చిన్నపాటి వర్షపు జల్లుల కారణంగా ఎన్నోఏళ్ల నుంచి ఉన్న చింత చెట్టు కొమ్మలు విరిగి పడిపోకుండా, పడిపోయేదశలో ఉండగా వాటి వల్ల ప్రమాదం జరుగుతుందని ముందస్తు జాగ్రత్తగా విద్యుత్‌శాఖ సిబ్బంది జెఎల్ఎం పవన్‌కళ్యాణ్, ఎఎల్ఎం కొండారెడ్డి చెట్టు కొమ్మలు కొట్టామని తెలిపారు. ఈ కారణముగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.

## ఫైలేరియా వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవాలి



కోవూరు, మార్చి21 ప్రభాతవార్త : ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ రవి బాబు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల పరిధిలోని 86 మంది ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు ప్లాస్టిక్ టబ్‌లు, మగ్గులు, టవల్‌లు, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఇటువంటి అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వి నియోగం చేసుకోవడమే కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దోమలు కుట్టకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. దీంతో పాటు కాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి తెలియజేశారు. సీహెచ్‌వో నర్సమ్మ, సూపర్‌వైజర్ దిలీప్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## నూరుశాతం పన్నుల వసూళ్లే ధ్యేయం



కోవూరు, మార్చి21 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని మార్చి 31లోగా నూరుశాతం పన్నులు వసూళ్ల చయాలనే లక్ష్యాన్ని అధిగ మించాలని డీఎల్‌పీవో ఆదినారాయణ అన్నారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆయన పంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన బిల్ కలెక్టర్లతో మాట్లాడుతూ ప్రతి బిల్ కలెక్టర్ వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఇంటి పన్నులు, కుళాయి పన్నులు నూరుశాతం వసూలు చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రజలు కూడా పంచాయతీ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సకాలంలో పన్నులు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, బిల్ కలెక్టర్లు ఉన్నారు.

## చిరుధాన్యాలలో అనేక పోషకాలు



**కోవూరు, మార్చి21 ప్రభాతవార్త :** చిరు ధాన్యాలు తీసుకోవడం వలన అందులో ఉండే పోషకాలు ఎంత గానో ఉపయోగపడతాయని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు ప్రాజెక్టు పరిధిలోని కోవూరు సెక్టార్‌లో మంగళవారం పోషణ్ పక్వాడా కార్యాక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు చిరుధాన్యాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను పూర్తిగా వివరించారు. ప్రధానంగా ఆకుకూరలు, గుడ్లు, పాలతో పాటు చిరుధాన్యాలు తీసుకోవడం పోషకాహార లోపాన్ని పూర్తిగా నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి మహిళ పోషకాహారం కలిగిన వాటినే అధికంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో అరుణ, సూపర్‌వైజర్ రాధిక, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాల్లో గీతాంజలి ముందంజ




**కోవూరు, మార్చి21 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నెల్లూరు మెడికవర్ ఆసుపత్రి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ అగ్రస్థానంలో ఉంటుందన్నారు. తమ కళాశాలలోని విద్యార్థులకు కేవలం చ,దువే కాకుండా వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడమే కాకుండా సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించేలా ఇటువంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తు న్నామన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ వైద్యశాల వైద్య నిపుణులు డి. చంద్రశేఖర్ పర్యవేక్షణలో బీపీ, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డాక్టర్ కె. సందీప్‌కుమార్, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

## అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



**కోవూరు, మార్చి21 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా అంతరించి పోతున్న అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీ ప్రసూన అన్నారు. కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకే ఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవులను తమ ఇష్టానుసారంగా నరికివేయడం వలన వవాతావరణంలో మార్పులు చోటు చేసుకుని ఆశించిన మేర వర్షాలు పడే పరిస్థితి ఉండదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అడవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌ప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శ్యామలకుమార్, డాక్టరన సుదర్శన్, డాక్టర్ రామాంజనేయులు, కోఆర్డినేటర్ ఎం. మధుసూదన్‌రావులు పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

## పంటనష్ట వివరాలను నమోదు చేయండి



**బిట్రగుంట, మార్చి 21 ప్రభాతవార్త** బోగోలు మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను ఆర్‌బికెల పరిధిలో సమగ్రంగా పరిశీలించి నష్టాల జాబితాను తయారు చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఆయన మంగళవారం మండలంలోని ఉమామహేశ్వరపురం, తెల్లగుంట తదితర గ్రామాలలో దెబ్బతిన్న వరిపైరును పరిశీలించారు. రైతులందరికి పరిహారం అందిస్తామని తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు కల్పించడమే ఆర్ఎస్ఆర్ విద్యాసంస్థ ధ్యేయం



**బిట్రగుంట, మార్చి 21 ప్రభాతవార్త** జిల్లాలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ధ్యేయమని కళాశాల కరస్పాండెంట్, శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మండలంలోని కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆల్‌స్టమ్ మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ ఎంపికల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా టెక్ మహేంద్ర, హావెల్స్, బ్లూస్టార్, పానాసోనిక్ వంటి కంపెనీల ప్రతినిధులు హాజరై నిరుద్యోగులకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉపాధి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. జిల్లా నలుమూలల నుండి 715 మంది నిరుద్యోగులు హాజరుకాగా 28 మంది సాఫ్ట్‌వేర్, నాన్ సాఫ్ట్‌వేర్ కింద 427 మందికి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారికి ఆయా కంపెనీల ప్రతినిధుల ద్వారా ఎమ్మెల్యేచే అపాయిమెంట్ సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. వీరనారాయణరెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, ఎవో ఆర్.వి. రమణారెడ్డి, మహేష్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దాత ద్వారా పాఠశాలలో మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభం

**బిట్రగుంట, మార్చి 21 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని కడనూతల, కోవూరుపల్లి, పాతబిట్రగుంట తదితర చోట్ల బెంగుళూరుకు చెందిన వ్యాపారవేత్త కొండా రవిసంజయ్ దాతృత్వంతో మజ్జిగ చలివేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇవో జయంతిబాబు మాట్లాడుతూ వేసవి తాపాన్ని తట్టుకునేందుకు దాత ద్వారా మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభించడం సంతోషకరమన్నారు. పాతబిట్రగుంటలో జరిగిన కార్యమంలో సర్పంచ్ రాంగోపాల్, ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, విద్యాకమిటీ చైర్మన్ రావి శీనయ్య పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన శ్రీ చైతన్య కళాశాల

**కావలి రూరల్, మార్చి 21 ప్రభాతవార్త** కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం కావలి పాతూరులోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడారు. పాఠశాలలోని నిరుపేద విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసి వారిని ప్రోత్సహించిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. పేరెంట్స్ కమిటీ వైస్‌చైర్మన్ సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు సంబంధించి హాల్‌టికెట్ చూపిస్తే ఉచితంగా ఆర్టీసి బస్సులలో విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లే సదుపాయం వుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ గోళ్ళ అమరజ్యోతి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల డైరెక్టర్లు మధుసూదనరావు, మాలకొండయ్య, స్కూల్ అసిస్టెంట్ సయ్యద్ హయ్యాల్ హయ్యూమ్, 18వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి




**కావలి రూరల్, మార్చి 21 ప్రభాతవార్త** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కాకతీయ ఇంగ్లీషు మీడియం హైస్కూలు కరస్పాండెంట్ జాకబ్ తెలియజేశారు. కావలి కోఆపరేటివ్ కాలనీలోని కాకతీయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జాకబ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి చదువుకున్న పాఠశాలను, వారి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో వున్నారన్నారు. మీరు కూడా వారందరిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంజుల, ప్రధానోనాధ్యాయిని ఫైవ్‌రోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలపై దాడి చేయడం దుర్మార్గం

**పాస్‌పోర్ట్ పోయినది**
కొప్పోలు సుబ్రమణ్యం, తండ్రి నాగయ్య, రత్నగిరి విలేజ్, పొదలకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 524345. నేను మా సొంత ఊరిలో కొత్త ఇంటిలోనికి మారుతుండగా పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం.K4769226 దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
సెల్: 9901732037, 9441985444

**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం** దేవాలయం లాంటి నిండు శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మవరం.సుబ్బారావు మండిపడ్డారు. మంగళవారం నగరంలోని గుప్తా పార్కు సమీపంలో ధర్మవరం తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ రాష్ట్రంలో వైసీపీ నేతలు అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్లేలపై చేసి దాడులకు ఒక మాయని మచ్చగా మిగిలిపోయిందన్నారు. నాయ కులపై దాడి చేసి శాసనసభ గౌరవాన్ని మంటగలిపి దేశంలో ఆంధ్ర రాష్ట్ర పరువు తీస్తున్న నేత జగన్ ఆయన భజన బృందమని ధ్వజమెత్తారు. ప్లాన్ ప్రకారమే అంగన్వాడీ నిరసనను డైవర్ట్ చేయడానికి ఈ దాడికి పాల్పడ్డారని విమర్శించాడు. టీడీపీ వాళ్ళపై దాడి చేయడమే కాకుండా తిరిగి తమని కొట్టినట్లు నాటకాలు ఆడుతున్నారన్నారు. జగన్ కుటుంబంలోని బాబాయినే చంపిన వాళ్ళకి ఇదో లెక్క కాదన్నారు. మీ అరాచకాలకి, దాడులకి భయపడే రోజులు పోయాయని, అందుకు నిదర్శనం మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలేనన్నారు. 2024లో ఎన్నికల సునామీలో వైసీపీ బంగాళాఖాతంలో కలవడం ఖాయమని ఆయన అన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ



**బుచ్చి మార్చి 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ఖాజానగర్ మెర్జిడ్ అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ వి.శకుంతల ఆద్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 3 వ తేది వరకు జరుగుతుందని సూపర్‌వైజర్ తెలిపారు. చిరుదాన్యాల గురించి వాటి ప్రాధాన్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. పోషకాహార లోపం మరియు రక్తహీనతకు గురికాకుండా ఉండాలంటే చిరుధాన్యాలతో చేసిన రకరకాల ఆహార పధార్దాలు తినాలని ఆమె సూచించారు. చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్దాలు తింటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. అధికమైన పోషకాలు పొందవచ్చునని తద్వారా గుండె జబ్బులు, మదుమేహం, మలబద్దకం, పెద్దప్రేగు క్యాన్సర్ రాకుండా నిరోధించవచ్చునని చెప్పారు. శక్తి స్దాయిలను పెంచుట కండరాల వ్యవస్దను బలోపేతం చేయడానికి చిరుధాన్యాలు బాగా ఉపయోగ పడుతాయని తల్లులకు అవగహన కల్పించారు. చిరుధాన్యాలతో ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఉర్దూ స్కూల్ హెడ్‌మాష్టార్ టి మస్తాయ్య, ఆషావర్కర్లు కె జయ, సుబాషిణి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గోన్నారు.

## గోరుముద్ద రాగిజావ కార్యక్రమం ప్రారంభం



**మర్రిపాడు, మార్చి21ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం తిమ్మానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం గోరుముద్ద రాగిజావ కార్యక్రమాన్ని సింగనపల్లి సర్పంచ్ రాచాల గీత, ప్రధా నోపాధ్యాయురాలు డి.భార్గవిలు ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ గీత మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న గోరుముద్ద పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్కూల్స్‌లో అమలు చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గోరుముద్ద కార్యక్రమంలో రాగిజావను చేర్చి ఆహారపు అలవాట్లను మార్చడమే కాక మంచి పౌష్టికాహారాన్ని అందించడం కూడా అని స్కూల్ చైర్మెన్ ఎస్.కె.ఖాన్‌సావలి కొనియాడారు . హెల్త్ సూపర్‌వైజర్ ఖాజామొహిద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులను రాగి జావ వలన రక్తహీనత నుండికాపాడుతుందన్నారు. రాగిజావ వారంలో మూడురోజులు మంగళ, గురు, శనివారాల్లో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పి.అనూష, ఉపాధ్యాయులు జి.రమణశ్రీను, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆర్.శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐ నాగేశ్వరరావు సంతాప సభ

**మర్రిపాడు, మార్చి21ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో దివంగత సిఐ నాగేశ్వరరావ్ అకాల మరణానికి స్ధానిక పోలీస్ సిబ్బంది సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. హఠాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటిన హాస్పెటల్‌కు తరించడం వైద్యం అందిస్తున్న సమయంలో చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని , ఆయన మరణం పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని అందరి మనసులను కలిచివేసిందన్నారు. మర్రిపాడు పిఎస్‌సిబ్బంది తో మంచి సంబంధాలు కలిగి ఉండి అందరి మనసుల్లో మంచి స్ధానం ఏర్పరచుకున్నారని ,పోలీస్ డిపార్ట్‌మెంట్ ఒక మంచి సిన్సియర్ ఆఫీసర్ ని కోల్పోయిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పోలీస్ సిబ్బంది మౌనం పాటించారు. దివంగత సిఐ నాగేశ్వరరావ్ కుటుంబానికి పోలీసులుప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంతాప సభలో ఎఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, కె.భాస్కర్, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## ఆశా వర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**నెల్లూరు మార్చి 21, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో ఆశా వర్కర్లు ఎదుర్కుంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆశా వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల.అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని ములుముడి బస్టాండు నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డీఎంహెచ్ఓ కార్యాలయం వరకు ర్యాలీ చేసి, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ వైద్యశాఖలో తమకు సంబంధం లేని పనులను కూడా ఆశా వర్కర్ల చేత చేయించడం అన్యాయమన్నారు. అలాగే పనిభారాన్ని తగ్గించాలని కోరారు. ఆశా వర్కర్ల నియామకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. ఆశాలపై వేధింపులు, రాజకీయ జోక్యాలను ఆపాలన్నారు. 104 ఉద్యోగుల కోసం ఆశా వర్కర్లతో అదనపు ఖర్చు చేయించరాదన్నారు. సెలవులు మంజూరు చేయాలని, సచివాలయాల పనులు ఆశా వర్కర్లతో చేయించరాదన్నారు. ఆశాలను రెగ్యులర్‌చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమం వద్దకు వచ్చిన డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య తమ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆశాలను వారికి కేటాయించిన విధులకు మాత్రమే వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అసోసియేషన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, టీవీవీ.ప్రసాద్, పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగిజావ పంపిణీ

**కొండాపురం, మార్చి 21 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని సాయిపేట శ్రీ దామ చినబాబు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కలజులపాట శ్రీనివాసులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు సులోచనదేవి మాట్లాడుతూ రాగిజావ వల్ల విద్యార్థులకు ఎన్నో విటమిన్ల ప్రోటీన్లు అందుతాయన్నారు. దీనివల్ల శారీరకంగా బలంగా వుండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసం మాధవ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సైదాదుపల్లిలో రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

**రాపూరు, మార్చి21 ప్రభాతవార్త** జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో బాగంగా మంగళవారం ప్రభుత్వం పాఠశాల్లో విద్యార్దులకు అందించే రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంబించారు. దీంతో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంబం అనంతరం రాపూరు మండలంలోని సైదాదుపల్లి, రామిరెడ్డిపల్లి గ్రామలలో గ్రామసర్పంచ్ భూపతి జయమ్మ, మండల జెసిఎస్ కన్వినర్ దందోలు నారాయణ రెడ్డిలు ప్రారంబించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేదిశగా ఈ రాగి జావ పంపిణీ చేపట్టినట్లు వారు తెలిపారు. రాగి జావ అందించడం ద్వారా విద్యార్ధులలో కాల్షియం, ఐరన్, లోపం రాకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయలు, విద్యాకమిటీ చైర్మన్ మట్టెం మునీంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు, వారి తల్లితండ్రులు, వైసిపి నాయకుడు భూపతి జయరామయ్య తదితరులు వున్నారు.

